# I. పాడండి


## 1) భరతమాత

మిలమిల మెరుపులు మెరిపిద్దాం
మువ్వన్నెల జెండను ఎగరేద్దాం

గలగల గళములు వినిపిద్దాం
దేశం కీర్తిని చాటిద్దాం

గణగణ గంటలు మోగిద్దాం
బంగరు తల్లికి మాలలు వేద్దాం

జనగణమనను పాడేద్దాం
భారత మాతకు హారతులిద్దాం



SCERT TELANGANA

**మాట్లాడండి :-**

1) చిత్రంలోని పిల్లలు ఏమి చేస్తున్నారు?
2) ఈ పాట ద్వారా మీరు ఏమి తెలుసుకున్నారు?

# 2) చల్‌చల్ గుర్రం

చల్ చల్ గుర్రం - చలాకి గుర్రం
కర్రతో చేసిన - గజ్జెల గుర్రం
మువ్వలు పట్టీ మెడలో వేసి
రంగుల హంగులు సింగారించి
వీపుకు జీను సాపుగవేసి
వదిలేస్తే సరి పరుగిడు గుర్రం
కళ్ళెం చేత్తో గట్టిగ బట్టి
గుర్రంమీద కూర్చొని ఉండి
చల్‌చల్‌మంటూ సవారి చేస్తే
పరుగులుతీయును గంతులు వేయును
చల్‌చల్ గుర్రం - చలాకి గుర్రం



SCERT TELANGANA

**మాట్లాడండి :-**

1) చిత్రంలోని పిల్లలు ఏమి చేస్తున్నారు?
2) మీరు వేటితో ఆడుకుంటారు?
3) ఆడుకుంటూ పాడే పాటలేవి?

# 3) ఎందుకురా?

ఎండలు కాసేదెందుకురా?
మబ్బులు పట్టేటందుకురా
మబ్బులు పట్టేదెందుకురా?
వానలు కురిసేటందుకురా
వానలు కురిసేదెందుకురా?
చెరువులు నిండేటందుకురా
చెరువులు నిండేదెందుకురా?
పంటలు పండేటందుకురా
పంటలు పండేదెందుకురా?
ప్రజలు బతికేటందుకురా
ప్రజలు బతికేదెందుకురా?
మంచిని పెంచేటందుకురా



**మాట్లాడండి :-**

1) వానలు ఎందుకు కురువాలి?
2) ఏయే కాలాలు ఉన్నవి?
3) పంటలు ఎవరు పండిస్తారు?


SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

# 4) ఏది మేలు?

గడపలన్నిటిలోన ఏ గడపమేలు
మాలక్ష్మి నివసించు మా గడపమేలు
అరుగులన్నింటిలోన ఏ అరుగుమేలు
ఇరుగు పొరుగులు జేరు మా అరుగుమేలు
వీథులన్నింటిలోన ఏ వీథిమేలు
చెట్లు పిట్టల నెలవు మా వీథి మేలు
ఊరులన్నింటిలోన ఏ ఊరు మేలు
పాడి పంటలు ఉన్న మా ఊరు మేలు



**మాట్లాడండి :-**

1) మీ ఊరి గురించి చెప్పండి.
2) మీ ఇల్లు ఎక్కడ ఉన్నది?
3) మీ వీథి ఎలా ఉంటుంది?

SCERT TELANGANA



